**పల్లవి :**

వెలది సింగారము వింతవింత బాగులాయ
చెలువపు విభుడవు చిత్తగించవయ్యా

**చరణాలు :**

తేటులు పువ్వులుండినచోటికి వచ్చుగాక
తేటులలో పువ్వులెట్లు తిరమాయను
గాటపు చందురు రాక కలువలు కోరుగాక
వాటమై చంద్రునితో కల్వలు తావుకొనునా

చవ్వనను సంపెంగ చిగురుపై పూచుగాక
పువ్వుకొనచిగురు దాపుగ నుండునా
వువ్విళ్లూర కొండలపై నుండుగాక సింహము
కొవ్వుమీరి సింహము కొండలు తా మోచునా

అల మరుతేరిపై నంప పొదు లుండుగాక
అలరుల పొదులు తేరున కలవా
బలిమి నీలానకు బంగారు గమ్యమౌగాక
నెలవై శ్రీవేంకటేశ నీలము గమ్యౌనా

*(VII-372)*